## విశ్వాసి ఎలా నడవాలి

| | |
|---|---|
| 1. దేవుని ఆత్మతో | రోమా 8:14 |
| 2. దీర్ఘ శాంతముతో | ఎఫేసి 4:3 |
| 3. సంపూర్ణ వినయంతో | ఎఫేసి 4:3 |
| 4. సాత్వికముతో | ఎఫేసి 4:3 |
| 5. దేవుని పిల్లలవలె | ఎఫేసి 5:1 |
| 6. వెలుగు సంబంధులుగా | ఎఫేసి 5:10 |
| 7. ఆత్మను అనుసరించి | గలతీ 5:25 |
| 8. జ్ఞానము కలిగి | కొలొస్స 4:5 |
| 9. క్రీస్తు అడుగు జాడలలో | 1 పేతురు 2:21 |
| 10. మంచి కార్యము అనుసరించి నడచుకొనుము | 2 యోహాను 11వ |

## ఎల్లప్పుడు చేయవలసిన పనులు

| | |
|---|---|
| 1. సేవయందే ఉండుడి | రోమా 13:6 |
| 2. సంతోషముతో ప్రార్థన చేయుడి | ఫిలిప్పీ 1:6 |
| 3. ప్రభువునందు ఆనందించుడి | ఫిలిప్పీ 4:4 |
| 4. ప్రార్థనలో పోరాడుచుండుడి | కొలొస్సి 4:12 |
| 5. సంభాషణ రుచికలదిగా | కొలొస్సి 4:6 |
| 6. మేలైనది అనుసరించుడి | 1 థెస్స 5:15 |
| 7. సంతోషముగా ఉండుడి | మీకా 4:5 |
| 8. సంతోషించువారము | 2 కొరింథి 6:10 |

గమనిక : మీ వ్యక్తిగత సాక్ష్యములు ఉంటే సీయోను సందేశములో ముద్రించుటకు కాగితము మీద వ్రాసి కాపరి గారికి అందజేయగలరు. ముద్రించుటలో తుది నిర్ణయం కాపరి గారిదే అని గమనించగలరు.

గమనిక: సీయోను సందేశం గురించి మీ అభిప్రాయములు సజేషన్ బాక్స్ లో వేయగలరు...



# సీయోను సందేశం

ఆధ్యాత్మిక సంఘ మాస పత్రిక

జూన్- 2016 సంపుటి : 2 సంచిక : 6

**2016 సంఘ వాగ్దానము**

**అందుకు—నా కృప నీకు చాలును, బలహీనతయందు నా శక్తి పరిపూర్ణమగుచున్నదని ఆయన నాతో చెప్పెను - 2 కొరింథి 12:9**

**And he said unto me, My grace is sufficient for thee: for my strength is made perfect in weakness.**

- 2 Cor 12:9

## సంఘ కాపరి లేఖ:

యేసుక్రీస్తు పరిశుద్ధమైన నామమున సంఘ సభ్యులకు, యవనస్తులకు, చిన్నారులకు సంఘ పరిచర్యను ప్రోత్సహిస్తున్న మీ అందరికి శుభములు.

2016 సంవత్సరములో 5 మాసములు విశ్వాస జీవిత యాత్రలో ముందుకు కొనసాగుటకు ఆ దేవాది దేవుడు చూపిన కృపావాత్సల్యమును బట్టి ప్రభువునకు వందనములు.

ఇంత గొప్ప సాక్షి సమూహాము మేఘము వలె మనలను ఆవరించియున్నందున మనము కూడ ప్రతి భారమును, సులువుగా చిక్కులబెట్టు పాపమును విడిచిపెట్టి, విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసువైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము. ఈ విధముగ కొనసాగుటలో ప్రతి విశ్వాసికి దేవుడు అనుగ్రహించు ఆత్మీయవరములు, పరసబంధమైన ప్రతి ఆశీర్వాదములు ఎదురు చూస్తూ ఉంటాయి.

సంఘ అభివృద్ధి కొరకు మీరందరు చేస్తున్న ప్రార్థనలకు ప్రభువు చూపిస్తున్న కృపనుబట్టి మీ అందరికి వందనములు. సీయోను మందిర విషయములో కాపరి మీద అన్యాయముగా పెట్టబడిన కోర్టు కేసును బట్టి కాపరి గారి విదేశ ప్రయాణము ఆలస్యము చేయబడినందులకు ఒక ప్రక్క నిరుత్సాహం కలిగిన, ప్రభువు తన ఉద్దేశమును నెరవేర్చ వలెనని ఆశతో ఎదురు చూస్తున్నాము. మే 16వ తారీఖు అరుణోదయ ప్రార్థన ధ్యానములో పరిశుద్ధాత్ముడు వాక్యము ద్వారా ఎంతో బలపరిచాడు.

-నిన్ను ఏ మాత్రమును విడువను, నిన్ను ఎన్నడును ఎడబాయను అని ఆయనయే చెప్పెను గదా. కాబట్టి, ప్రభువు నాకు సహాయుడు, నేను భయపడను, నరమాత్రుడు నాకేమి చేయగలడు? అని మంచి ధైర్యముతో చెప్పగలవారమై

యున్నాము.(హెబ్రీ 13:5,6)

గొర్రెల గొప్ప కాపరియైన యేసు అను మన ప్రభువును నిత్యమైన నిబంధన సంబంధమగు రక్తమును బట్టి మృతులలో నుండి లేపిన సమాధానకర్తయగు దేవుడు, యేసుక్రీస్తు ద్వారా తన దృష్టికి అనుకూలమైన దానిని మనలో జరిగించుచు, ప్రతి మంచి విషయములోను తన చిత్త ప్రకారము చేయుటకు మిమ్మును సిద్ధపరచును గాక.

మే 30వ తారీఖు కోర్టు తీర్పు ఇవ్వనైయున్న దినమందు మీరందరు ప్రార్థించారు. ఆ దినము కూడా ప్రభువు వాగ్దానమిచ్చి బలపరచాడు. ...యెహోవా విమోచించినవారు పాటలుపాడుచు తిరిగి సీయోనునకు వచ్చెదరు. వారి తలల మీద నిత్యానందముండును వారు ఆనంద సంతోషములుగలవారై వచ్చెదరు దుఃఖమును నిట్టూర్పును ఎగిరిపోవును. (యెషయా 35:9) ప్రార్ధనకు ఫలితంగా కోర్టు వారు కేసు కొట్టిపేశారు. ప్రభువుకు మహిమ కలుగునుగాక.(హెబ్రీ 13:20,21)

మన కొరకు ప్రాణ త్యాగము చేసి రక్షించిన దేవుడు వాగ్దానమిచ్చి నెరవేరుస్తాడనిఆశిస్తూ, సంఘ కార్యక్రమాలలో మీరందరు చూపిస్తున్న ఆశక్తిని బట్టి గొర్రెల గొప్ప కాపరియైన మన రక్షకుడైన యేసు మెండుగా మిమ్ములనందరిని దీవించాలని ఆశిస్తున్న మీ కాపరి...

- రెవ. జాన్ పాల్ రెడ్డిపోగు

తప్పక చదవండి

## ఓటమి పాఠములు నేర్పుట కొరకే!

## LEARN FROM FAILURE

“ఆశర్యముగ అనిపిస్తున్నది కదూ! కాని, ఇది వాస్తవము. అనేకమంది గొప్పవారు, నాయకులు, రాజులు, ఇతరులు ఓడింపు వలన చక్కని పాఠములు నేర్చుకున్నారు.

“Everything I touch goes sour! Nobody will ever believe me again.”

Have you everfelt like the youngman who spoke these words?

“ నేను తాకిన ప్రతి ఒక్కటి చెడు! ఎప్పటిల నా మీద ఎవరికి నమ్మకం లేదు.”

ఈ యవనస్థుడు తలంచి నిరుత్సాహపడినట్లు, నీలో కూడ అలాంటి నిరుత్సాహము కలిగిందా? ఇక ఎవ్వరు నన్ను నమ్మరు, నా జీవితమే ఓడింపు జీవితమని దిగులు పడుతున్నావా?

ప్రతి ఒక్కరు ఏదో ఒక సమయములో ఒకసారి లేదా మరియొకసారి నేను ఫలాన



**గమనిక :**

ప్రియమైన పాఠకులు! మీరు వాక్యంలో ఇంకా లోతైన విషయాలు తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే క్విజ్ వేస్తున్నాము. దయచేసి కొంత సమయం కేటాయించి చదివి క్విజ్ వ్రాయుటకు ప్రయత్నం చేయగలరు. చదివి వ్రాయుట వలన క్రొత్త విషయాలు మాత్రమే కాదు ఆ సమయములో వాక్యముతో దేవుడు మీతో మాట్లాడుతాడు. పరిశుద్ధాత్మ మిమ్ములను నడిపించును.

జవాబులు వాక్యమంత వ్రాయకుండ సరియైన పదములను రిఫరెన్సులతో వ్రాయండి.

**బైబిల్ క్విజ్ 17**

### న్యాయాధిపతుల నుండి

1. ఏతాము బండ సందులో నివసించిన న్యాయాధిపతి ఎవరు?
2. దేవమందిరం కలిగియున్న మనుష్యుడు ఎవరు?
3. ఇశ్రాయేలీయులందరు ఒక్క మనుష్యుడైనట్టుగా ఏకీభవించి ఏ ఊరివారితో యుద్ధము చేసారు?
4. గుడారములలో నుండు స్త్రీలలో ఎవరి భార్య దీవెననొందును?
5. దేవుడు ఎవరి మీదికి దురాత్మను పంపెను?
6. ఎవరి బలముతో ఉదయించు సుర్యునివలె ఉంటారు?
7. గిద్యోనుకు మరొక పేరు?
8. దేవుడు ఇశ్రాయేలీయుల కొరకు ఎందుకు న్యాయాధిపతులను పుట్టించాడు?
9. కేయిను ఎవరు?
10. ప్రాణము విసిగి చావగోరిన న్యాయాధిపతి ఎవరు?

**సమాధానములు వచ్చే సంచికలో**

**క్విజ్ 16 సమాధానములు:** 1. బాలుడైయుండగా 2. 4:2 3. వ్యభిచార మనస్సుండుట వలన 4. గిలాదు 5. ఎఫ్రాయిము 6. నీతి, దయాదాక్షిణ్యములు 7. దేవుని గూర్చిన జ్ఞానము 8. దేవుని ధర్మశాస్త్రము మరచుటవలన 9. బలిపీఠములు 10. యెహోవా మార్గములు

**క్విజ్ 16 - సరియైన సమాధానములు వ్రాసినవారు:** 1.V. Ruth 2. Y. Mary Prasad 3Jyothi Christopher 4. Jyothi 5. Vijaya Prasad 6. D. Esther 7. K. Madhavi 8. Y. Matha 9.K. Rebecca Jayarao

విషయములో పూర్తిగా ఓడిపోయానని భావిస్తారు. చాలామంది ఓటమి అనే భయము ద్వారా వారిని వారు నాశనమునకు గురిచేసుకుంటారు. భయముతో కూడిన ఒడింపు, ఒక వ్యక్తి దాని నుండి బయటకు వచ్చే ప్రయత్నము చేయకముందే నిరుత్సాహపరచివేస్తుంది.

ఎందుకు ఓటమి అనేది మనలను భయమునకు గురి చేస్తుంది? కారణము ఇప్పుడు ఇతరులు ఏమనుకుంటారో? వారు ఏమంటారో? ఇక నా జీవితం వృదా అయిపోయిందని భావిస్తారు. ఎదో ఒకటో ఒరియొక తప్పిదము చేయడమునుబట్టి ఇక ఓడిపోయాను కాబట్టి నాకు అవమానము కలిగినదని భావిస్తాము.

ఎంతమంది వారి జీవితములో అన్ని విషయములలో విజయవంతులు (Successful) అయ్యారు? ఒక్కరు ఉండరని నా భావన. ప్రతి ఒక్కరు జీవితములో ఎదో ఒక పొరపాటు చేసి ఉంటారు. చెప్పాలంటే జీవితములో గొప్ప విజయవంతులు ఎవరంటే – తమ తప్పిదముల నుండి పాఠములు నేర్చుకొని వారి ఒడింపులను మంచి తరుణములుగా మార్చుకున్న వారు.

మనలో అనేకమంది విజయకార్యముల ద్వారా కంటే పొరపాటుల ద్వారానే అనేక విషయాలు నేర్చుకుంటాము. ఉదాహరణకు అబ్రహం లింకన్ తన వ్యాపారములో ఓటమి పొంది 17 సంవత్సరములు అప్పులు కడుతు వచ్చాడు. ఒక మంచి అందమైన అమ్మాయిని వివాహము చేసుకోవాలని తీర్మానించుకున్నాడు కాని, వివాహము కాకుండానే ఆ అమ్మాయి చనిపోయింది. రాజకీయాలలో లెజిస్లేచర్ గా, దేశ ఉప ప్రెసిడెంట్ గా పోటి చేసి ఓడిపోయాడు. అయిన తన ఓటమి ద్వారానే అమెరికా దేశ ప్రెసిడెంట్ గా ఎన్నుకొనబడి అందరిలో ప్రియమైన ప్రెసిడెంట్ గా పిలువబడినాడు. ఇది నా జీవితములో ఎలా జరుగుతుంది అనే ప్రశ్న రావచ్చు. దానికి సరియైన మార్గం ఒకటే. మొదట మన జీవితములో జరిగిన పొరపాట్లను అంగీకరించాలి. రెండవది దేవుడు తన ఉద్దేశము నేరవేర్చును అని నమ్మాలి. మూడవది మన జీవితములో అభివృద్ధి పొందాలన్నది ఆయన ఉద్దేశం.

అందుకొరకే ఓడిపోయిన మన జీవితాలను వెలిగించుటకు దివి నుండి భువికి వచ్చి మరణమునొందు వరకు తన్నుతాను తగ్గించుకొని ఓడిపోయిన మన జీవితాలను వెలిగించి విజయవంతులునుగా చేసాడు. ఈ వాక్కులు అంగీకరిస్తే, సందేహం లేకుండ "నన్ను బలపరచువానియందే నేను సమస్తము చేయగలను" (ఫిలిప్పి 4:13) అని దృడ విశ్వాసముతో చెప్పగలము.

జీవితములో ఓటమి కలిగి నిరుత్సాహ స్థితిలో ఉన్నావా? ఇక ఎందుకు ఈ జీవితం అనే ప్రశ్న ఎదురవుతుందా? నీ ఓటమి ద్వారా నీ జీవితమును ఉత్తేజపరచి నిన్ను ఉన్నత స్థాయికి చేర్చగల యేసు చెంతకు వచ్చి, నీ చింత యావత్తు ఆయనకు అప్పగించు. నీ జీవితాన్ని విజయవంతముగా చేసి సంతోష ఆనందములతో నిన్ను తృప్తిపరుస్తాడు. నమ్ముచున్నావా? నమ్మినట్లయితే నమ్మువానికి సమస్తము సాధ్యమే.



**బైబిల్ క్విజ్ 10**

**సండేస్కూల్ క్లాస్ 15 సం|| లోపు పిల్లలకు**

## యాకోబు పత్రిక నుండి

1. దేవుని స్నేహితుడు ఎవరు?
2. ఎవరు ధన్యులు?
3. ఏది మన ఆత్మలను రక్షిస్తుంది?
4. ఏమి కొదువగా ఉంటె దేవుని అడగవలెను?
5. దేవుడు ఎక్కువగ ఏమి ఇచ్చును?
6. ఏమి చేయకపోతే పాపము కలుగును?
7. జీవ కిరీటము ఎవరికి పొందుకుంటారు?
8. ఏ విషయములో మొహమాటము ఉండకూడదు?
9. యాకోబు ఈ పత్రిక ఎవరికి వ్రాసాడు?
10. రోగిని ఏమి స్వస్థపరుస్తుంది?

**క్విజ్ 9 సమాధానములు:** 1. దేవుని మూలముగ పుట్టినవారు 2. పాపము చేయడు 3. ఆజ్ఞలను గైకొని , దేవునికి ఇష్టమైనవి చేయునప్పుడు 4. దేవుని కుమారుని అంగీకరించని వారు 5. భద్రము చేసుకోవాలి 6. దేవుని ఎరిగియున్నారు 7. నీతిని 8. అపవాది యొక్క క్రియలు లయపరచుటకు 9. 10. పరిపూర్ణ ప్రేమ

**క్విజ్ 9 కి సమాధానములు వ్రాసినవారు:** 1. Kott Babu 2. K. Sandeep

## గమనించండి

సంఘు సభ్యుల కోరిక మేరకు వార కూడికలలో మార్పు చేయబడినవి

**బైబిల్ స్టడీ- గురువారం సా|| 6:30 ని || లకు**

**విజ్ఞాపన ప్రార్ధనలు - సా|| 6:30 ని || లకు**

**స్త్రీల సహవాసం - సా||4:30 ని || లకు**

తప్పక పాలుపొందండి